

అశ్వారావుపేట రూరల్: వినాయకపురంలో ఇంటింటి ప్రచారం



అశ్వారావుపేట రూరల్: రామాలయంలో పూజలు



చంద్రుగొండ: ప్రచారం చేస్తున్న నాయకులు



అశ్వారావుపేట రూరల్: మ్యానిఫెస్టో కరపత్రాల పంపిణీ



అశ్వారావుపేట టౌన్: పేటమాలపల్లిలో నాయకుల ప్రచారం

# సంపదను పెంచడం.. ప్రజలకు పంచడం

### సీఎం కేసీఆర్ లక్ష్యం ఇదే
### ఓటర్లు ఆలోచించి ఓటు వేయాలి
### బీఆర్ఎస్ ఎన్నికల ఇన్‌చార్జ్ ఉప్పల

దమ్మపేట, నవంబర్ 17: ''రాష్ట్ర సంపదను పెంచి, ప్రజలకు పంచడమే సీఎం కేసీఆర్ లక్ష్యం. గత ఐదేళ్ల పాలనలో జరిగింది ఇదే. దీనిని ఓటర్లంతా గమనించాలి. ఆలోచించి ఓటు వేయాలి. ప్రజాప్రభుత్వంగా చక్కటి పాలనను అందించిన బీఆర్ఎస్‌ను మరోసారి గెలిపించాలి'' అని, ఆ పార్టీ అశ్వారావుపేట నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జ్ ఉప్పల వెంకటరమణ విజ్ఞప్తి చేశారు. ఆయన శుక్రవారం దమ్మపేటలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నియోజకవర్గ అభివృద్ధిని చూసి, బీఆర్ఎస్ అభ్యర్థి మెచ్చా నాగేశ్వరరావును గెలిపించాలని ఓటర్లను కోరారు. పామాయిల్ రైతులకు కనీస మద్దతు ధర ఇస్తామని ఇప్పటికే కేసీఆర్ హామీ ఇచ్చారని చెప్పారు. నర్సరీలకు ఉచిత కరెంటు ఇస్తామన్నారు. 'జల్, జంగిల్, జమీన్' నినాదంతో ఉద్యమించిన ఆదివాసీ యోధుడు కుమ్రం భీం ఆశయాలను కేసీఆర్ ప్రభుత్వం నెరవేర్చిందని, నియోజకవర్గంలో 25,957 మందికి పోడు పట్టాలు అందించిందని చెప్పారు. 2014లో బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడక ముందు, ఆ తర్వాత నియోజకవర్గం ఎలా ఉందో చూడాలని కోరారు. నియోజకవర్గంలోగల రెండు పామాయిల్ కర్మాగారాల క్రషింగ్ సామర్థ్యాన్ని పెంచగలిగామన్నారు. సమావేశంలో పార్టీ ప్రజాప్రతినిధులు-నాయకులు రావు జోగేశ్వరరావు, పైడి వెంకటేశ్వరరావు, దారా మల్లికార్జునరావు, ఉయ్యాల చిన్నవెంకటేశ్వరరావు, దారా యుగంధర్, దొడ్డా రమేష్, పర్వతనేని రామకృష్ణ, యార్లగడ్డ బాబు, గాజుబోయిన ఏసుబాబు, చిన్నశెట్టి సత్యనారాయణ, బెక్కం వెంకటేశ్వరరావు, పానుగంటి చిట్టిబాబు, అబ్దుల్ జిన్నా, శ్రీరాముల సత్యనారాయణ, పండూరి వీరబాబు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఉప్పల వెంకటరమణ

### ఆలయాల్లో పూజలు.. ఇంటింటి ప్రచారం

అశ్వారావుపేట రూరల్, నవంబర్ 17: మెచ్చా నాగేశ్వరరావు విజయాన్ని కాంక్షిస్తూ మండలంలోని తిరుమలకుంట గ్రామంలోగల రామాలయం, ముత్యాలమ్మ ఆలయంలో పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అశ్వారావుపేట రూరల్, నవంబర్ 17: మండలంలోని వినాయకపురం గ్రామంలో బిర్రం వెంకటేశ్వరావు ఆధ్వర్యంలో పార్టీ ప్రజాప్రతినిధులు-నాయకులు ఇంటింటి ప్రచారం చేశారు. నారం లక్ష్మి, జుజ్జూరి వెంకన్నబాబు, చెన్నరావు, సున్నం రామలక్ష్మయ్య, జుజ్జూరి రాంబాబు, పానుగంటి లక్ష్మణరావు, ఉప్పల మురళి, జక్కుల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

చంద్రుగొండ, నవంబర్ 17: మెచ్చా నాగేశ్వరరావును గెలిపించాలని కోరుతూ జడ్పీటీసీ సభ్యుడు కొణకండ్ల వెంకటరెడ్డి ఆధ్వర్యంలో నాయకులు చంద్రుగొండ పంచాయతీలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. దార వెంకటేశ్వరరావు, సూర వెంకటేశ్వరరావు, చీదెళ్ల పవన్‌కుమార్, చాపలమడుగు రామరాజు, మల్లెల వెంకటేశ్వర్లు, దడిగల మల్లేష్, నరకుళ్ల వాసు, నరసింహారావు పాల్గొన్నారు.

అశ్వారావుపేట టౌన్, నవంబర్ 17: పట్టణంలోని పేటమాలపల్లి, కోనేరు బజార్, గెస్ట్‌హౌస్ బజార్, పంచాయతీ కార్యాలయం వీధిలో ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామ్మూర్తి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు ప్రచారం చేశారు. కన్నాయన, కోటగిరి సీతారామస్వామి, కాసాని చంద్రశేఖర్, సంపూర్ణ, యూఎస్ ప్రకాష్, తాడేపల్లి రవి, సంక ప్రసాద్, నందికోల వెంకన్నబాబు, త్రినాథ్, లింగంకుంట కృష్ణ, లింగిశెట్టి వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## సహకార సంఘాల అభివృద్ధికి సహకరించాలి



మాట్లాడుతున్న రాగమయి

అన్నపురెడ్డిపల్లి, నవంబర్ 17: సహకార సంఘాల అభివృద్ధికి రైతులు సహకరించాలని చంద్రుగొండ బ్రాంచ్ మేనేజర్ రాగమయి కోరారు. మండలలోని గుంపెన సొసైటీ కార్యాలయంలో శుక్రవారం సమావేశంలో ఆమె మాట్లాడుతూ... సహకార సంఘాల ద్వారైతులకు అనేక సేవలు అందిస్తున్నామన్నారు. సహకార సంఘాల బలోపేతానికి కృషి చేయాలని కోరారు. సీఈవో సున్నం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాల్లో సదుపాయాలు ఉండాలి



శిక్షణ ఇస్తున్న అబ్జర్వర్

అశ్వారావుపేట, నవంబర్ 17: పోలింగ్ కేంద్రాల్లో అన్ని సదుపాయాలను కచ్చితంగా ఏర్పాటు చేయాలని సెక్టోరల్ ఆఫీసర్లను నియోజవర్గ అబ్జర్వర్ గణేష్ ఆదేశించారు. ఎన్నికల నిర్వహణపై సెక్టోరల్ ఆఫీసర్లతో మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం సమావేశమయ్యారు. బ్యాలెట్ పేపర్లు అమర్చడం, పోలింగ్ నిర్వహణపై శిక్షణ ఇచ్చారు. అనంతరం అచ్యుతాపురం, నారంవారిగూడెం గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్ పి.రాంబాబు, అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ కృష్ణప్రసాద్ పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ అమ్మవారి విగ్రహం ఊరేగింపు

అశ్వారావుపేట టౌన్, నవంబర్ 17: పట్టణంలోని వడ్డెర బజార్‌లో నూతనంగా నిర్మించిన ముత్యాలమ్మ దేవాలయంలో అమ్మవారి విగ్రహాన్ని ఈ నెల 19న శాస్త్రోక్తంగా ప్రతిష్ఠించనున్నారు. ఆ విగ్రహాన్ని శుక్రవారం పుర వీధుల్లో భక్తులు ఊరేగించారు. ఈ నెల 19న అన్నసమారాధన వేడుక ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. భక్తులంతా హాజరుకావాలని, అమ్మవారి దయకు పాత్రులు కావాలని కోరారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

అశ్వారావుపేట, నవంబర్ 17: పట్టణంలో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాలు.. మండలంలోని నారంరవారిగూడెం కాలనీకి చెందిన గంటా ఉమామహేశ్వరరావు(46) ద్విచక్ర వాహనంపై శుక్రవారం అశ్వారావుపేటకు వచ్చాడు. స్థానిక దుకాణంలో కిరాణా సామాగ్రి కొనుగోలు చేసి స్వగ్రామం వెళ్తున్నాడు. వ్యవసాయ కళాశాల ఎదుట ఇతడి వాహనాన్ని ఎదురుగా వచ్చిన లారీ ఢీకొంది. ఉమామహేశ్వరరావు అక్కడికక్కడే మృతి చెందాడు. ప్రమాద స్థలాన్ని ఎస్సై శ్రీకాంత్ పరిశీలించారు. మృతదేహాన్ని పోస్ట్‌మార్టం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడి కుమారుడు రాం సుధీర్ ఫిర్యాదుతో కేసును ఎస్సై దర్యాప్తు చేస్తున్నారు. నల్గొండ జిల్లాకు చెందిన లారీ డ్రైవర్ బైరుస్వామిని అదుపులోకి తీసుకున్నారు. లారీని స్టేషన్‌కు తరలించారు.

# ఊరూరా నాగుల చవితి

నాగుల చవితి వేడుకలు ఊరూరా జరిగాయి. భక్తులు ఆలయాల్లో పూజలు చేశారు. పాము పుట్టల్లో పాలు పోశారు. పుట్టలపై పసుపు, కంకుమ చల్లి పూజలు చేశారు.

- న్యూస్ నెట్‌వర్క్



అన్నపురెడ్డిపల్లి



దమ్మపేట



చంద్రుగొండ



అశ్వారావుపేట టౌన్



అశ్వారావుపేట రూరల్



అశ్వారావుపేట



అశ్వారావుపేట టౌన్